గ్రూప్-4 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న అధికారులు

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 20 : టీజీపీఎస్సీ గ్రూప్-4 పరీక్షల్లో ఎంపికై వివిధ ప్రభుత్వ శాఖలకు కేటా యించిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనను బుధవారం మహబూ బ్‌నగర్ కలెక్టర్ కార్యాలయం, పాలమూరు విశ్వవిద్యాలయంతోపాటు పలు ప్రభుత్వ శాఖల్లోని ఆయా కార్యాలయాల్లో చేపట్టారు. రెవెన్యూ శాఖకు కేటా యించిన 38మంది అభ్యర్థుల ధ్రువపత్రాలను జిల్లా రెవెన్యూ అధికారి రవికుమార్ పర్యవేక్షణలో కలెక్టరేట్ ఏవో శంకర్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పరిశీలించారు. కొందరు అభ్యర్థులు నిర్దేశించిన తరహాలో 3 అటెస్టెడ్ జిరాక్స్ కాపీలతో రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదేవిధంగా పీయూ పరిపాలన భవనంలో 8 మంది అభ్యర్థుల ధ్రువపత్రాలను రిజిస్ట్రార్ ఆచార్య డి.చెన్నప్ప పర్యవేక్షణలో ఓఎస్డీ టూ వీసీ డా.మధుసూదన్‌రెడ్డి, ఏఆర్ వెంక ట్‌ేశ్వర్లు, సూపరింటెం డెంట్ రవీందర్ పరిశీలించారు. దస్త్రాలన్నీ సక్రమంగా ఉన్న అభ్యర్థులు వెంటనే జాయినింగ్ రిపోర్టు ఇవ్వాలని రిజిస్ట్రార్ సూచించారు. కార్యక్రమంలో పీయూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే

ఆలయాన్ని పరిశీలిస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే

బాలానగర్, నవంబర్ 20 : మొదంపల్లి గ్రామంలోని శివాంజనేయస్వామి ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో పాటు.. ఆలయంలో అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఆలయాన్ని పరిశీలించారు. గ్రామాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీప్రకారం ఆలయ అభివృద్ధికి రూ. 5లక్షలు అందజేస్తానని తెలిపారు.

దాడులకు పాల్పడితే ఊరుకోం: ఎంపీ డీకే అరుణ

బాలానగర్, నవంబర్ 20 : మత విద్వేశాలు రెచ్చగొట్టేలా ఆలయాలపై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరు కోమని మహ బూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇటీవల మండలంలోని మొదంపల్లి గ్రామంలో శివాంజనేయస్వామి ఆలయంలోని విగ్రహాన్ని కొందరు ధ్వంసం చేసిన నేపథ్యంలో బుధవారం ఆమె ఆలయాన్ని పరిశీలించారు. ఆమె వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహి తీడ్డి, జిల్లా కార్యదర్శి అశోక్‌కుమార్ గుప్తా, రాబోతుల శ్రీనివా స్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

విగ్రహ పునఃప్రతిష్ఠాపనకు విరాళం

బాలానగర్, నవంబర్ 20 : మొదంపల్లి శివాంజనేయస్వామి ఆలయంలో విగ్రహం వినఃప్రతిష్ఠాపనకు మండల బీఆర్ఎస్ నాయకులు రూ. 20 వేలు విరాళం అందజేశారు. బుధవారం మొదంపల్లిలో ఆలయాన్ని పరిశీలించిన మండల పార్టీ అధ్య క్షుడు శ్రీనివాస్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి విగ్రహ పునఃప్రతిష్ఠకు విరాళం అంద జేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, శివానందరెడ్డి, గణేశ్‌గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నింటా రాణించాలి

క్యాంటీన్ ప్రారంభిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, నవంబర్ 20 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆ లక్ష్య సాధనకు సీఎం రేవం ట్‌రెడ్డి మహి ళాశక్తి క్యాంటీన్లకు ప్రభుత్వం ద్వారా రుణాలు అందజేస్తున్నారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండల కేంద్రంలో మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్వ మం డల కేంద్రంలో మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ని ప్రారం భిచడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మీరెడ్డి, నాయకులు సిద్ధార్థరెడ్డితోపాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఫారాల నమోదులో ఆపరేటర్ల పాత్ర కీలకం

నారాయణపేట టౌన్, నవంబర్ 20 : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఫారాల నమోదులో ఆపరేటర్ల పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ బెన్‌షాలం అన్నారు. బుధవారం వృత్తి నైపుణ్య శిక్షణ అభివృద్ధి కేంద్రంలో మీసేవ, తాసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో పనిచేసే డాటా ఎంట్రీ ఆప రేటర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వే వంద శాతం పూర్తయిన తర్వాతే సర్వే వివరాలను కంప్యూటర్లలో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. వివరాల నమోదు విషయంలో ఆపరేటర్లు తప్పులకు ఆస్కారం ఇవ్వరాదని, ఫారాలలో ఏ వివరాలు ఉంటే వాటినే నమోదు చేయాలన్నారు. కుటుంబ వివరాల నమోదును ఆపరేటర్లు గోప్యంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఈడీఎం విజయ్, సీపీవో యోగానంద్, శ్రీదేవి, డీపీవో కృష్ణ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

కార్మికుడి పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, నవంబర్ 20 : భూత్పూర్ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న లింగగాళ్ల రంగన్న మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ అమిస్తా పూల్‌లోని మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయనవెంట ఫ్లోర్ లీడర్ శ్రీనివా స్‌రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు సాయిలు, శివరాజు, సత్యనారాయణ, పవన్, శ్రీను ఉన్నారు.

ఒలింపిక్ సంఘానికి అనుబంధపత్రం అందజేత

మహ బూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 20 : రాష్ట్ర ఒలింపిక్ క్రీడా సంఘం సభ్యులు అభినందించిన అనుబంధ పత్రాన్ని నూతనంగా ఎన్నికైన ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్పీ వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్, కోశా ధికారి ఉమామహేశ్వర్‌రెడ్డి, బాబులాల్ బుధవారం హైదరాబాద్‌లో అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా నుంచి ఒలింపిక్ సంఘానికి నూతనంగా ఎన్నికైన కమిటీని బలపర్చేందుకు రాష్ట్రం కమిటీ తరపున అనుబంధ పత్రాన్ని అందిస్తారని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పొరపాట్లు లేకుండా డేటా ఎంట్రీ చేయాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 20 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సేకరించిన వివరాలు ఆన్‌లైన్ డేటా ఎంట్రీ తప్పుల్లేకుండా నిర్వ హించాలని కలెక్టర్ విజ యేందిరబోయి సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 17 మండలాల డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సంబంధిత అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. డేటా వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని ఆదేశించారు. ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్ర శేఖర్ డేటా ఎంట్రీ నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. మండలాల వారీగా లాగిన్ యూజర్ ఐడీ, పాస్ వర్డ్‌లను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయా వివరాల మేరకు మొదట డేటా ఎంట్రీ డెమో నిర్వ హించి అనంతరం జాగ్రత్తగా సమగ్ర కుటుంబ వివరాల డేటా వివరాలు ఆన్‌లైన్‌లో క్రోడీకరించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్స హిస్తూ టీజీఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వేగవంతంగా నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో మాట్లాడారు. టీఫైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్ వాహనాలు 9 మందికి, షెడ్యూల్ తెగల వారికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్, టాటా ఏఏస్, మారుతి డిజైర్ వాహనాలు మొత్తం 8మందికి పెట్టుబడి రాయితీ, సర్వీ సెక్టార్‌లో ఒకరికి పావలా వడ్డీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలి పింది. కార్యక్రమంలో జీఎం ప్రతాప్, ఎల్‌డీఎం భాస్కర్, డీడీ రమాదేవి, ఇంజి నీర్ సురేశ్, ఎంపీఐ రఫు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాతృ మరణాల నియంత్రణపై దృష్టి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 20 : మాతృ మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజయేందిర బోయిసూచించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ జిల్లా జనరల్ దవాఖాన, ఆరోగ్య కేంద్రాల వైద్యా ధికారులతో మాతృమరణాలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లా డారు. మార్చి నుంచి ఇప్పటి వరకు నాలుగు మాతృమర ణాలు చోటు చేసు కోవడం బాధాకరం అన్నారు. గర్భం దాల్చిన వెంటనే మహి ళలకు పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిని నమోదు చేయాలన్నారు. హైరిస్క్ గర్భస్థ మహిళలను గుర్తించి దానికి అను గుణంగా చికిత్స తీసుకు నేలా ప్రోత్స హించాలన్నారు. హైరిస్కు గర్భిణులను గుర్తించేందుకు గ్రామీణ స్థాయిలో ఏఎన్ఎం, ఆశ, అంగన్‌వాడీ సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రసవ సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాతృ, శిశు మరణాలు సంభవిం చకూడదని ఆదేశించారు. సమావేశంలో డీఎం హెచ్‌వో కృష్ణ, జిల్లా జనరల్ దవాఖాన అధికారులు, గైనకాలజిస్టులు, చిన్నపిల్లల వైద్యులు ఉన్నారు.

17శాతం తేమ ఉన్న వడ్లు కొనాల్సిందే..

హన్వాడ/మహ్మదాబాద్, నవంబర్ 20 : ధాన్యం కొను గోలు కేంద్రాల్లో 17శాతం తేమ, తాలు, మట్టి లేకుండా సన్న రకం, దొడ్డు రకం ఉన్న వడ్లను కొనుగోలు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రాల్లో రైతు సేవా సహకార సంఘం, మహ్మదాబాద్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి అధికారులతో పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజూధాన్యం కొను గోలుకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రైతుల నుంచి కొను గోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోనే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. ధాన్యం కేంద్రాల దగ్గర రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసు కోవాలి. ధాన్యం తూకం చేసిన వెంటనే లారీలో లోడ్ చేసి ఆయా రైస్ మిలర్లకు తరలించాలని ఆదేశించారు. 14శాతం తేమతో ఎవ రైతు వరి కొను గోలు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్రాల దగ్గర రాత్రి వేళల్లో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. తూకంలో మోసం చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

తప్పులు లేకుండా సర్వే చేయాలి

గ్రామాల్లో చేస్తున్న కుటుంబ సమగ్ర సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని కలెక్టర్ విజయేందిర బోయిఎన్యుమరేటర్లకు సూచించారు. బుధవారం మహమ్మదాబాద్‌లో ఇంటింటి సమగ్ర సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేలో 75వివరాలు పూర్తిగా నింపాలని చెప్పారు. ప్రతి కుటుంబ సర్వేకు తప్పని సరిగా కోడ్ వేయాలని ఆదేశించారు.

నేడు సదర్ ఉత్సవాలు

మహబూ బ్‌నగర్ అర్బన్, నవంబర్ 20 : జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్‌లో గురువారం సదర్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ నాయకులు శాంతన్నయాదవ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీలో ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ముడా చైర్మన్ లక్ష్మన్‌యాదవ్‌తో కలిసి యాదవ సంఘం నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో నర్సింహులుయాదవ్, సాయిలుయాదవ్, శ్రీనివా స్‌యాదవ్, కౌన్సిలర్ నర్సింహులుయాదవ్, పాపారా యుడు, అంజన్నయాదవ్ పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 20 : ఈ నెల 22న మహ బూబ్‌నగర్ మెట్టుగడ్డ పిల్లలమర్రి రోడ్‌లో ఉన్న జిల్లా ఎంప్లాయా మెంట్ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయా మెంట్ అధికారి ఎన్ మైత్రిప్రియ తెలిపారు. వివిధ కంపెనీల్లోని 550 ఖాళీల భర్తీకి నిర్వహించే ఈ జాబ్‌మేళాకు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ చదివి 18-30 ఏండ్లలోపు వయసు గల నిరుద్యో గులు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల వారు శుక్రవారం ఉదయం 10:30గంటలకు విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, బయోడేటా ఫారంతో జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు సరాసరి రూ.16వేల నుంచి 20వేల వరకు వేతనం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయ సిబ్బంది ఫోన్ నెంబర్లు 9948568830, 9550206227ను సంప్రదించాలని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మరికల్, నవంబర్ 20 : మండలంలోని పస్పుల కేజీబీవీ పాఠశాలలో నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యా ధికారి మనోరంజనీ బుధవారం ప్రకటనలో కోరారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో స్కావెంజర్ పోస్టుకు గురువారం వరకు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. నైట్ వాచ్ఉ మెప్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, స్థానిక మహి ళకు ప్రాముఖ్యత ఉంటుందని విద్యాధికారి పేర్కొన్నారు.

ఉపాధి పనులను గుర్తించండి

నవాబ్‌పేట, నవంబర్ 20 : ఉపాధి హామీ పథకంలో నూతన పనులు గుర్తించి వెంటనే అంచనాలు వేసి పనులు ప్రారంభించాలని ఎంపీడీవో జయరాంనాయక్ సిబ్బందికి సూచించారు. మండలకేంద్రంలో ఉపాధి హామీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరగా గ్రామపంచాయతీల వారీగా పనులు గుర్తించి వచ్చే మార్చి నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీవో జ్యోతి, ఈసీ రెడ్యానాయక్, టీఏలు నర్సిం హులూరి, ముజీబ్, జైపాల్‌రెడ్డి ఉన్నారు.

స్వల్పంగా పెరిగిన ఉల్లి ధరలు

దేవరకద్ర, నవంబర్ 20 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం ఉల్లి ధరలు స్వల్పంగా పెరి గుట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు దేవరకద్ర మార్కెట్‌కు ఉల్లిని విక్రయించేందుకు తీసుకువస్తుండడంతో మూడు వారాల నుంచి ఉల్లిధరలు తగ్గుతూ వచ్చాయి. బుధవారం ఉల్లి ధర క్వింటాకు గరిష్ఠంగా రూ.3,990, కనిష్ఠంగా రూ.3000 ధర పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థుల ప్రతిజ్ఞ

నారాయణపేటరూరల్, నవంబర్ 20 : మండలంలోని జాజాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం విద్యార్థులతో మత్తు పదార్థాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎంవో విద్యాసాగర్, జీహెచ్ఎం భారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

దామరగిద్ద, నవంబర్ 20 : మండల కేంద్రానికి చెందిన కార్తీక్ గోల్డ్ మెడల్ సాధించినందుకు జెడ్పీహెచ్ఎస్ అశోక్ ప్రశంసాపత్రం ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబరీష్, శంభులింగంతోపాటు విద్యార్థులు ఉన్నారు.

అన్ని పండుగలకు సమప్రాధాన్యం : అభిమన్యురెడ్డి

పూజలు చేస్తున్న యువనేత అభిమన్యురెడ్డి

నవాబ్‌పేట, నవంబర్20 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల పండుగలకు, సంస్కృతీ, సంప్రదాయాలకు సమప్రాధాన్యం కల్పించడం జరి గిందని బీఆర్ఎస్ యువనాయకుడు చించోడ్ అభిమన్యురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కారుకొండ గ్రామ పంచాయతీ శ్యామగడ్డతండాలో బుధవారం నిర్వహించిన తుల్జాభవానీమాత ఉత్సవాలను లంబాడ గిరిజన సోదరులు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లిం చకున్నారు. కార్యక్రమంలో కారుకొండ మాజీ ఎంపీటీసీ గోపాల్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, బీఆర్ఎస్ యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు మెండె శ్రీను, నాయకులు గవీండ్ల శంకర్, రాజ్‌కుమార్, రఘుగౌడ్, జైపాల్‌రెడ్డి, ప్రకాష్, తరు ణ్‌నాయక్, నరేందర్‌నాయక్, సంతో ష్‌నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర నాయకుడు జాన్‌వెస్లీ

నారాయణపేట, నవంబర్ 20 : కాంగ్రెస్ మెని ఫెస్టోలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ మూసీ సుంద రీకరణలో పెద్దలను విడిచి పేదల మీద ప్రభుత్వం తన ప్రతాపాన్ని చూపిస్తుందని విమర్శించారు. లగచర్లలో 1374 ఎకరాల సారవంతమైన వ్యవసాయ భూమిని పరిశ్రమల పేరుతో రైతుల నుంచి బలవంతంగా లాక్కొనే ప్రయత్నాన్ని మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. నారాయణపేట కొండగల్ ఎత్తి పోతల పథకాన్ని, కృష్ణ, వికారాబాద్ రైల్వే లైన్‌ను వెంటనే ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాములమెరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌రాం ఉన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

నారాయణపేట, నవంబర్ 20 : కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములమెరెడ్డి, ఏఐపీకేఎస్ జిల్లా ప్రధాన యాదగిరి అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర పిలుపులో భాగంగా బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అను కూల ఆర్థిక విధానాల వలన దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అన్ని పంటలకు మద్దతు ధర, వ్యవసాయ ఖర్చులకు 50శాతం అదనంగా జోడించి అమలు చేయాలన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్‌ల వలన కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, 8గంటల పని దినం, ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారని, ఈ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, జిల్లా అధ్యక్షుడు బాలప్ప, ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మరికల్, నవంబర్ 20 : మండలకేంద్రంలోని 133/11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వెంకటనారాయణ బుధవారం ప్రకటనలో తెలిపారు. మరికల్, అప్పంపల్లి, వెంకటా పూల్ సబ్‌స్టేషన్ల పరి ధిలో అంతరాయం కలుగనుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

ఎలిగండ్లలో పెంకుటిల్లు దగ్ధం

మరికల్, నవంబర్ 20 : విద్యుదాఘాతంతో ఓ పెంకు టిల్లు దగ్ధమైన ఘటన బుధవారం మండలంలోని ఎలిగండ్లలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే ఎలిగండ్ల గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి తన తల్లితో కలిసి పెంకు టిల్లులో నివాసం ఉంటున్నాడు. మంగళవారం ఉదయం ఆయన హైదరాబాద్ వెళ్లారు. అయితే బుధవారం తెల్లవారు జామున ఇంట్లో నుంచి ఒక్కసారిగా మంటలు రావడం చూసిన ఇంటి పక్కల వారు విద్యుత్ కనెక్షన్ తీయించి మంటలను ఆర్పించారు. ఇంట్లో పెట్టెలో నూతన ఇంటి నిర్మాణం కోసం ఉంచి రూ. 5.35 లక్షల నగదుతోపాటు బియ్యం, దుస్తులు కాలి బూడిదయ్యాయి. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

నవా బ్‌పేట, నవంబర్ 20 : మండలంలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన కట్ట శివకుమార్ అనే ఒకటో తరగతి చదు వ్తున్న బాలుడు బుధవారం తప్పిపోగా.. అతడిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్సై కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన శివకుమార్ దారితప్పి వెళ్లిపోయి తీగల్‌పల్లి వద్ద సంచరిస్తుండగా విధుల్లో ఉన్న కానిస్టేబుల్ భాస్కర్‌కు కన్పించడంతో అతడిని చేర దీసి నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు ఎస్సై తెలిపారు. బాలుడిని పూర్తిగా విచారించగా కాకర్లపహాడ్ గ్రామస్తుడు అని తెలియడంతో బాలుడి తల్లిదండ్రులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అప్ప గించినట్లు ఎస్సై తెలిపారు. అయితే బాలుడిని చేరదీసిన కానిస్టేబుల్ భాస్కర్‌ను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్సై దామోదర్, నాయకులు రాజు, ఆశన్న, మాధ వ్తు తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నారాయణపేట, నవంబర్ 20 : ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పారాలీగల్ వాలంటీర్ హాజమ్మ అన్నారు. బుధవారం పట్టణంలోని ఉమెన్ డెల మెంట్ కమ్యూనిటీ సెంటర్ హాల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ ఆశమ్మ, హెల్త్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

దామర గ్ది, నవంబర్ 20 : డిసెంబర్ 1న హైదరాబా డ్‌లోని ఖింఖాన గ్రౌండ్‌లో నిర్వ హించే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గ్యాంగ్ హన్మంతు కోరారు. బుధవారం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మండలంలోని సంజనాపూర్‌లో విడుదల చేశారు. కార్యక్రమంలో మద్దెల బీరు హన్మంతు, తమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

రేపు పాలమూరుకు బీసీ కమిషన్

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 20 : విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన తరగతుల స్